A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 75 ఆదివారం సెప్టెంబర్ 17- 2023 పేజీలు 4. వేల :4 /



# “వైఎస్సార్ కాపు నేస్తం” నాలుగో విడత నిధులు జమ.

ఆంధ్ర ప్రగతి నిడదవోలు సెప్టెంబర్ 16: ‘వైయస్ఆర్ కాపు నేస్తం’ నాలుగో విడతలో భాగంగా బటన్ నొక్కి రూ.536.77 కోట్ల నిధులను సీఎం జగన్ లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారు. వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరి ప్రభుత్వమని సీఎం జగన్ ఉద్ఘాటించారు. ఏ ప్రభుత్వం కూడా వైయస్ఆర్ కాపు నేస్తం కార్యక్రమం అమలు చేయలేదని, కులం, మతం, రాజకీయాలు చూడకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అర్హత ఉంటే చాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. అర్హులైన 3,57,844 మంది అక్కచెల్లెమ్మలకు రూ.536.77 కోట్ల మేర ఆర్థిక సాయాన్ని విడుదల చేశారు. ‘ వైయస్ఆర్ కాపు నేస్తం’ ద్వారా 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన నిరుపేద మహిళలకు ప్రభుత్వం ఏటా రూ.15,000 చొప్పున ఐదేళ్లలో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సాయాన్ని అందచేస్తోందని సీఎం తెలిపారు. నేడు అందచేసిన సాయంతో కలిపితే ఇప్పటివరకు పథకం ద్వారా మొత్తం రూ.2,029 కోట్లు ఆర్థిక సాయాన్ని అందించినట్లవుతోందని సీఎం పేర్కొన్నారు. అంటే ఒక్కో పేద కాపు అక్క చెల్లెమ్మకు నాలుగేళ్ళ కాలంలో అందించిన లబ్ధి అక్షరాలా రూ.60,000 అని ప్రతి నిరుపేద అక్కచెల్లెమ్మ ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, వారికి మంచి జరగాలన్న తపనతోనే ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. సామాజిక న్యాయం అన్నది ఒక నినాదంగా కాకుండా విధానంగా మార్చుకున్న ప్రభుత్వం మనదని, కాపు సోదరులకు రెండు క్యాబినెట్లో నలుగురు చొప్పున మంత్రులు ఉన్నారని సీఎం పేర్కొన్నారు. కాపు సోదరుడికి నా పక్కన ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చి పక్కనే కూర్చోబెట్టుకున్నానని చెప్పారు. ఐదు ఉప ముఖ్యమంత్రుల పదవుల్లో కాపు సోదరుడు కనిపిస్తాడని చెప్పడానికి గర్వపడుతానని అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కాపులకు ఏకంగా 12 శాతం ఇచ్చాం. మనందరి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఎక్కడా లంచాలు, వివక్ష లేదు. కులం, మతం చూడటం లేదు. రాజకీయాలు చూడటం లేదు. చివరికి ఏ పార్టీకి ఓటు వేశారని కూడా చూడటం లేదు. నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు. అర్హత ఉంటే చాలు నేరుగా నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి డబ్బులు వెళ్తున్నాయి. అక్షరాల 2.35 లక్షల కుటుంబాలకు నేరుగా బటన్ నొక్కి పంపించిని సొమ్ము, ఇందులో కాపులకు అందించిన మొత్తం అక్షరాల రూ.22,333 కోట్లు అని సవినయంగా సగర్వంగా తెలియజేస్తున్నాను




## ఈడీ నిఘాలో 17 మంది బాలీవుడ్ సెలబ్రిటీలు




మహాదేవ్ గ్యాంబ్లింగ్ యాప్ యజమాని సౌరభ్ చంద్రశేఖర్ వివాహం ఈ ఏడాది ఫిబ్రవరిలో దుబాయిలో జరిగింది. తన వివాహం కోసం సౌరభ్ రూ.200 కోట్లు ఖర్చు చేసినట్టు ఈడీ అధికారులు తెలుసుకున్నారు. పెళ్లిలో అంత ఖర్చు దేనికి పెట్టారయ్యా? అంటే.. చంద్రశేఖర్ వివాహ ఖర్చులో అధిక భాగం హాజరైన బాలీవుడ్ సెలబ్రిటీల చెల్లింపుల కోసమేనని తెలిసింది. దీంతో 17 మంది బాలీవుడ్ సెలబ్రిటీలకు విచారణకు రావాలంటూ ఈడీ సమన్లు జారీ చేస్తున్నట్టు తెలిసింది. టైగర్ ష్రాఫ్, సన్నీ లియోన్, గాయని నేహా కక్కర్ తదితరులు వివాహానికి హాజరైన వారిలో ఉన్నారు. చంద్రశేఖర్ తన వివాహం కోసం ముంబై నుంచి బాలీవుడ్ సెలబ్రిటీలతోపాటు వెడ్డింగ్ ప్లానర్లు, డెకరేటర్లను రప్పించినట్టు తెలిసింది. సౌరభ్ కు వ్యతిరేకంగా రూ.5,000 కోట్ల మనీలాండరింగ్ కేసును ఈడీ దర్యాప్తు చేస్తోంది. చంద్రశేఖర్, అతడి భాగస్వామి రవి ఉప్పల్ దుబాయి నుంచి ఆన్ లైన్ గ్యాంబ్లింగ్ యాప్ నిర్వహిస్తున్నారు. వీరిద్దరూ చత్తీస్ గఢ్ రాష్ట్రానికి చెందిన వారు. వీరి కోసం ఈడీ వేటాడుతోంది. ఈడీ వర్గాల సమాచారం ప్రకారం చంద్రశేఖర్ 2022లోనూ దుబాయిలో పెద్ద పార్టీ ఒకటి నిర్వహించాడు. ఆ సమయంలో బాలీవుడ్ సెలబ్రిటీలకు రూ.40 కోట్లు చెల్లించాడు. చంద్రశేఖర్ గ్యాంబ్లింగ్ కార్యకలాపాలపై గత డిసెంబర్ నుంచి ఈడీ దర్యాప్తు నిర్వహిస్తుండగా, బాలీవుడ్ తో లింకుల వ్యవహారం తాజాగానే వెలుగు చూసినట్టు తెలిసింది

## ముందు వైసీపీని ఓడించాలి..

### ఆ తర్వాతే రాజు ఎవరో, మంత్రి ఎవరో ఆలోచిద్దాం

-: పవన్ కల్యాణ్




జనసేనాని పవన్ కల్యాణ్ ఏపీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ ది ధైర్యం అనుకుంటారని, కానీ అది పిచ్చ అని వ్యాఖ్యానించారు. జగన్ మానసిక స్థితి బాగాలేదని, కేంద్రం ప్రత్యేక మానసిక వైద్యులను పంపించాలని వ్యంగ్యం ప్రదర్శించారు. పవన్ ఇవాళ మంగళగిరిలో జనసేన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ మానసిక స్థితి బాగా లేదని ఏ డాక్టర్ ను అడిగినా ఇదే చెబుతారని అన్నారు. “ఇంట్లోంచి బయటికి రాలేడు, ఒక ప్రెస్ మీట్ పెట్టలేడు, ఆఖరికి నన్ను తిట్టాలన్నా కూడా పేపర్ పదిసార్లు చదివి తిడతాడు. జపాన్ ప్రభుత్వాన్ని కూడా ఇరిటేట్ చేయగలిగిన మహానుభావుడు జగన్” అని ఎద్దేవా చేశారు. ఇక జగన్ చాలా క్రూరమైన వ్యక్తి అని అతడి సన్నిహితులు తనకు చెప్పారని పవన్ వెల్లడించారు. అయితే, గడాఫీ, సద్దాం హుస్సేన్ వంటివారు కూడా ఇలానే అనుకున్నారు... కానీ వాళ్లు ఏమయ్యారో మీకు తెలుసు అని వ్యాఖ్యానించారు.

పవర్ షేరింగ్ విషయం నాకు వదిలేయండి!

పవర్ షేరింగ్ విధానంతో, 2024 ఎన్నికల్లో బలమైన స్థానాలతో జనసేన పార్టీ బరిలో దిగుతుంది. ఎన్ని స్థానాలు అనేది నాకు వదిలేయండి. పవర్ షేరింగ్ విషయం నేను చూసుకుంటాను. ముందు మనం వైసీపీని ఓడించాలి. ఆ తర్వాత రాజు ఎవరో, మంత్రి ఎవరో ఆలోచిద్దాం. ఇప్పుడు అనవసరమైన చర్చలు వద్దు. పొత్తులకు సంబంధించి సమన్వయ కమిటీకి నాదెండ్ల మనోహర్ గారిని అధ్యక్షుడిగా నియమిస్తున్నాను. 2009లో కన్న కలలను 2024లో మనం సాకారం చేద్దాం.. అన్నారు పవన్.

## బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ లో చేరిన నల్లాల ఓదేలు దంపతులు

- రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఓదేలు, ఆయన భార్య భాగ్యలక్ష్మి

-మంచిర్యాల జడ్పీ ఛైర్ పర్సన్ గా ఉన్న భాగ్యలక్ష్మి

-బీఆర్ఎస్ తరపున మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఓదేలు



తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదేలు, ఆయన భార్య, మంచిర్యాల జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ భాగ్యలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో వీరు కాంగ్రెస్ లో చేరారు. వీరితో పాటు వారి అనుచరులు కూడా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. 2009 సాధారణ ఎన్నికలు, 2010 ఉప ఎన్నికలు, 2014 సాధారణ ఎన్నికల్లో నల్లాల ఓదేలు వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2018 ఎన్నికల్లో ఓదేలుకు టికెట్ ను నిరాకరించి బాల్క సుమన్ కు సీటు ఇచ్చింది. దీంతో ఓదేలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఈ నేపథ్యంలో జెడ్పీటీసీగా గెలుపొందిన భాగ్యలక్ష్మికి జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ గా అవకాశం ఇచ్చారు. అయితే పార్టీలో తనకు సముచిత స్థానం ఇవ్వడం లేదనే కారణంతో ఆయన కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత కొన్ని పరిణామాల నేపథ్యంలో మళ్లీ బీఆర్ఎస్ లో చేరారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు.

# చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా భూమా ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు.

- 4వ రోజు దీక్షల్లో పాల్గొన్న కాపు వ్యాపార సంఘ నాయకులు
- హైటెక్ సిటీ సృష్టికర్త చంద్రబాబు - దేశవ్యాప్తంగా కొనసాగుతున్న నిరసనలు



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:
మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 4వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 4వ రోజు శనివారం కాపు వ్యాపార సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఐటి సంస్థల ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారని తెలిపారు. హైటెక్ సిటీ సృష్టికర్త చంద్రబాబు అని, ప్రపంచవ్యాప్తంగా చంద్రబాబు అరెస్టును నిరసిస్తున్నారని, ఇప్పటికైనా జగన్ ప్రభుత్వం కళ్ళు తెరిచి చంద్రబాబును విడుదల చేయాలని కోరారు. హైదరాబాద్, బెంగళూరు, అమెరికా లాంటి నగరాల్లో కూడా చంద్రబాబు వెంట తామున్నామంటూ మద్దతు పలకడం గొప్ప విషయమన్నారు. నారా లోకేష్ జాతీయ మీడియాతో ఢిల్లీలో మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ లో ఎటువంటి ఆధారాలు లేకున్నా జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించి చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున ఓటింగ్ లో పాల్గొని జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈరోజు దీక్ష లో బలిజ వ్యాపార సంఘం నాయకులు అమిదేల చందు, కామిని మల్లికార్జున, గుద్దేటి వెంకటేశ్వర్లు, చెన్నంశెట్టి శ్రీనివాసులు, కొమ్మ హరి, జ్వాల తిరుమలేష్, సంఘ వెంకటేశ్వర్లు,నట్టువ గంగాధర్,తోట సురేష్,తోట సుబ్రమణ్యం, ఆవుల నాగ కిట్టి,బావనాసి సతీష్ కుమార్, పల్లె బీమాశంకర్, తోట ధనుంజేయుడు, బంగారు జగదీష్, సింహాద్రి సురేష్ బాబు,నవీన్,%%. చంద్ర శేఖర్,మిడతా మురళి, నరసింహులు, బద్రి సుబ్బారాయుడు, మిద్దె మురళి, పసుపులేటి నారాయణ, సంఘ బ్రహ్మం,నాగేశ్వర్ రావు బ్యాంక్, కంకర రమణ, చిన్న సంజీవ రాయుడు, దండే లక్ష్మీ నారాయణ,బావనాసి వెంకటేశ్వర్లు, మోత్కురు కోతురయ్య, నందిగామ రామచంద్రుడు,దండే లోకేష్, దండే సుమన్,దండే పవన్, నమల్ల పవన్, భారత్,గోవర్ధన్, బాల మద్దిలేటి,నందిగామ పెద్ద నేమిలయ్య, దండే సుబ్రమణ్యం, తోట విజయ్ కుమార్, మయూరి వెంకటేశ్వర్లు, గుద్దేటి చిన్న మహానంది,దండే నాగేంద్ర, వసంత రమేష్, మరియు బలిజ, వ్యాపార సంఘం నాయకులు భారీఎత్తున పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో వాష్రూమ్లను ప్రారంభించిన ఎంపీ ,ఎమ్మెల్యే



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:
నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఎన్నో సంవత్సరాల నుండి కళాశాలలో విద్యార్థులకు, ప్రధానంగా మహిళా విద్యార్థినులకు అవసరమైన వాష్రూంలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న పరిస్థితిని తెలుసుకొన్న ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి కార్పోరేట్ సంస్థ లారస్ ఎమ్మెన్సీ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో 20లక్షల వ్యయంతో అధునాతనవిధానంతో నిర్మించిన వాష్ రూంలను శుక్రవారం ఆ సంస్థ ప్రతినిధి సౌమ్యా చావ,ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డితో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద మహిళా విద్యార్థినులకు అవసరమైన వాష్రూం అను ఏర్పాటు చేయడానికి ఆర్థిక సహకారం అందించిన లారస్ కంపెనీ సౌమ్యా చావ కు సీఈఓ చావ సత్యనారాయణకు కళాశాల విద్యార్థుల తరువున ధన్యవాదాలు తెలిపారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు అన్ని విద్యాసౌకర్యాలు వసతులు కల్పించేందుకు కార్పోరేట్ సంస్థలు సమాజిక బాధ్యతను తీసుకోవడం అభినందనీయం అన్నారు. మరిన్ని సంస్థలు ముందుకు రావాలని కోరారు. కళాశాలను రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామన్నారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డా. శశికళారెడ్డి లావురుస్ కంపెనీ ప్రతినిధి సామన్య చావ, మరియు సీఈఓక్కు ఎమ్మెల్యే, ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ పాంషావలి, దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఏపీఎస్ పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళరెడ్డి, స్థానిక కౌన్సిలర్ శేకిరెడ్డి అనురాధ, మాజీ కౌన్సిలర్ పుల్లమ్మ కౌన్సిలర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 5,13,14,వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:
నంద్యాల పట్టణంలోని అన్ని వార్డులలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 5వ వార్డులో 10లక్షల వ్యయంతో రెండు సీసీ రోడ్లను ప్రారభించడం జరిగింది. అలాగే 13 మరియు 14 వార్డులలో 38లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైనేజ్లు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ , మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా ప్రారభించడం జరిగింది. ఇది కాదా అభివృద్ధి అంటే అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, వార్డు కౌన్సిలర్లు ఆరిఫ్ నాయక్, కాల్వ సరస్వతి, ఆళ్లగడ్డ విమలమ్మ వార్డు ఇంచార్జీలు. కాల్వ నాగరాజు, సోమశేఖరెడ్డి, వైఎస్సార్సీపీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నంద్యాల పట్టణంలో రాజకీయాలకు అతీతంగా అన్ని వార్డులను సమదృష్టితో చూస్తూ అభివృద్ధి చేపడుతున్నామని. నేడు నంద్యాల పట్టణంలోని 5,13,14 వార్డులలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదికాదా అభివృద్ధి అంటే అని ఎమ్మెల్యే అన్నారు. విమర్శకులకు పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కనబడటంలేదా అని సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు అవసరమైన చోట అభివృద్ధిని చేయడం, ఆ అభివృద్ధిని చేశామని చెప్పడంలో తప్పేంటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పట్టణంలో అనేక అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామని, రోజు ఏదో ఒక వార్డులో భూమిపూజ కార్యక్రమాలు. ప్రారంభోత్సవాలతో పండుగ వాతావరణం ఉంటున్నదని, ప్రజలు తమ అభివృద్ధి పనులతో హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.
ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ.. నంద్యాలలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం. నిర్వహించిన వార్డులలో స్థానిక సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తూ అనేక అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పార్టీలకు అతీతంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. వార్డు ప్రజల తరుపున ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే భూమాను కలిసి మద్దతు పలికిన జనసేన నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:
తెలుగుదేశం పార్టీతో కలిసి పనిచేస్తామని జనసేన నాయకులు పిడతల సుధాకర్ పేర్కొన్నారు. శనివారం నంద్యాలలోని భూమా కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తలు భూమా బ్రహ్మానందరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుకు నిరసనగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబును కలిసి మద్దతు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాలలో జనసేన నాయకులు, కార్యకర్తలు కలవడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో వారిని కలుపుకొని కార్యక్రమాలు చేస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు తాము మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని కలిసామని, ఆయనకు అన్ని విధాల మద్దతు ఇస్తున్నట్లు జనసేన నాయకులు సుధాకర్ తెలిపారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, జగన్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు తామంతా తెలుగుదేశం పార్టీతో కలిసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పిడతల సుధాకర్ తో పాటు రవి, సురేష్, సాయి, సందీప్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డు ప్రక్రియ మొదలు కాబోతుంది,

- ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులు, మీ యొక్క పిల్లల ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలి

(కంగ్టి, సెప్టెంబర్ 16) కొత్త రేషన్ కార్డు ప్రక్రియ మొదలు కాబోతుంది కావున , ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులు, మీ యొక్క పిల్లల ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలి అని కంగ్టి డీలర్ మారుతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డు ప్రక్రియ మొదలు కాబోతుంది, కాబట్టి ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులు, మీ యొక్క పిల్లల ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోగలరాని తెలిపారు. ఎందుకు అనగా మీయొక్క పిల్లల వేలిముద్రలను ధ్రువీకరించబడుతుంది. కాబట్టి కంపల్సరీ ఆధార్ సెంటర్ కి వెళ్లి ప్రతి ఒక్కరూ వేలిముద్రని, అప్డేట్ చేయించుకోగలరని, అదేవిధంగా వయస్సు పైబడిన వారి యొక్క వేలిముద్ర పడని యెడల రేషన్ బియ్యం కట్ అవుతాయి. కాబట్టి ఫోన్ నెంబర్ కు ఓటిపి వచ్చే విధంగా (కే వై సి) చేసుకోవాలన్నారు అన్నారు. అదేవిధంగా రేషన్ షాప్ కు వచ్చి మీయొక్క వేలిముద్రని ధ్రువీకరించగలరని తెలిపారు. దయచేసి కంగ్టి గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని కంగ్టి డీలర్ మారుతి తెలియజేశారు.

# జన్మదిన వేడుకలు సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

(కంగ్టి సెప్టెబర్ 16) తడ్కల్ మండలం ముర్కుంజల్ గ్రామంలో రాందాస్ పటేల్ కూతురు ఆరాధ్య పటేల్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అజీముద్దీన్ గ్రామ యువకులు వికాస్ పటేల్ బి జి కె జ్ఞానేశ్వర్ కురుమ శ్రీకాంత్ కురుమ దినేష్ పటేల్ రాజు పటేల్ ప్రతాప్ పటేల్ జ్ఞానేశ్వర్ రావు బాలాజీ పటేల్ మల్లికార్జున్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ చెక్కు లబ్ధిదారులు అందించిన ఎమ్మెల్యే:

( కంగ్టి సెప్టెంబర్ 16 ) కంగ్టి మండలంలోని భీంమ్రా గ్రామ పంచాయతీ పరిధిలోని పత్తు నాయక్ తాండ కు చెందిన రాథోడ్ వెంకట్ నాయక్ తన గుర్రం తో పాటుగా కరెంట్ షాక్ తో మరణించి నందున విద్యుత్ శాఖ ద్వారా 5,00,000/- రూపాయల చెక్కును వారి భార్య వాలు బాయి కి అందించిన ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి
వారితో పాటుగా ఖేడ్ మండల జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,గ్రామ సర్పంచ్ బస్వరాజ్ పాటిల్,నాయకులు చంద్ర శేఖర్,కొమ్ము శేఖర్ తదితరులు ఉన్నారు.

# సింగూర్ ప్రాజెక్టు లో చేపపిల్లలను,రొయ్యలను వదిలిన ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు



మునిపల్లి)
మునిపల్లి, పుల్కల్ మండల్ సింగూర్ ప్రాజెక్టు లో బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి చేపపిల్లలను, రొయ్యలను వదిలిన ఆర్థిక,ఆరోగ్య శాఖమంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు.పాల్గొన్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ్ కి నేత ముఖ్యమంత్రి కెసిఆర్ గారి కృషితో మునుపెన్నడు లేనివిధంగా చరిత్ర తిరగరాసేలా మత్సకారులను ప్రోత్సాహించడం చేపలు రొయ్యలు పంపిణీ చేయడం హర్షనీయదగ్గ విషయమని వారన్నారు .అనంతరం మత్సకారులు ఎమ్మెల్యే క్రాంతన్న కు మంత్రి హరీష్ రావు లకు ధన్యవాదములు తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్ జడ్పీ చైర్మన్ మంజూశ్రీ జైపాల్ రెడ్డినారాయణ ఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి , టి ఎస్ టి పి సి చైర్మన్ మఠం భిక్షపతి పిడీ శ్రీనివాస్ రావు,జడ్పీ సీఈఓ ఎల్లయ్య జిల్లా అధికారులు నియోజకవర్గం లోనిప్రజాప్రతినిధులు సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గులైన ప్రజలకు అండగా

# తాతిరెడ్డి తులసిరెడ్డి.

**--పేద ప్రజలపై దౌర్జన్యాలు చేయడం మానుకోండి. -కనీస వసతులు కల్పించకుండా ఖాళీ చేయమంటే ఎలా?**

**-పేదల కడుపులు కొడితే పుట్టగతులు వుండవు.**

**-సౌకర్యాలు కల్పిస్తే ..ఖాళీ చేస్తారు. -బొగ్గులైను వాసులకు న్యాయ సహాయం అందిస్తాం**

**-కుందూ ఒడ్డున ఎంపి,ఎమ్మెల్యే ఒక్కరోజు పడుకోండి లక్ష ఇస్తా.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:

పేద వారిపై రాజకీయ నాయకులు దౌర్జన్యాలు మానుకోవాలని,పేదవారి కడుపులు కొడితే పుట్టగతులు వుండవని సీనియర్ న్యాయవాది,తెలుగుదేశం నాయకులు తాతిరెడ్డి తులసిరెడ్డి ఘాటుగా వైసీపీ నాయకులను హెచ్చరించారు.నంద్యాల పట్టణం లోని బోగ్గులైన్ ప్రాంతంలోని బాధితులను కలిసి న్యాయపరంగా న్యాయ సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.భాదితులు ఆయనతో తమ భాదను వెళ్లగక్కారు.కొన్నేళ్లుగా ఇక్కడే నివాసం వుంటూ ఎందరినో ఆప్తులను కోల్పోయామని విలపించారు. కూలీ నాలి చేసుకొని జీవనం సాగించే మా పై నేతలు,అధికారులు ఇల్లు కులగొడతామని భయపెడుతున్నారు అని వాపోయారు.కుందూ ఒడ్డున తమకు అన్ని వసతులు కల్పిస్తే వెళ్ళిపోతామని లేదంటే చావడానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ మీరు గెలవడానికి మాత్రం పేదవారి ఓట్లు కావాలి కాని వారి సమస్యలు మాత్రం నేతలకు పట్టడం లేదని విమర్శించారు. పేదవారి పై రాజకీయనాయకులు దౌర్జన్యాలు మానుకోకపోతే పుట్టగతులు ఉండవనీ హెచ్చరించారు.కుందూ ఒడ్డున పట్టాలు తీసుకొని బొగ్గు లైన్ ప్రాంతాన్ని విడిచిపెట్టాలని చెప్పడం సరి కాదన్నారు.పేదలకు పట్టాలు ఇస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు.కుందూ ప్రాంతంలో ఇల్లు కాని గుడిసెలు వేసుకుంటే కనీస సౌకర్యాలు కరెంటు,మంచి నీరు,రోడ్లు లేకుండా ఎలా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు.వర్షాలు పడితే వరద నీరు,దోమల సమస్య వుంటుందని అన్నారు.అక్కడ అన్ని సౌకర్యాలు కల్పించిన తర్వాతనే ఖాళీ చేస్తారని అన్నారు.అన్యాయంగా పేదల ఇల్లు పడగొట్టే ఆలోచన మంచి పద్ధతి కాదన్నారు.పేదలు పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నారని,న్యాయపరంగా పోరాడుతానని బయపడొద్దు మీకు అండగా నేను వుంటానని బరోసా కల్పించారు.

మాజీ కౌన్సిలర్ చింతపల్లి సుబ్బారాయుడు మాట్లాడుతూ 1967 నుంచి బొగ్గు లైన్ ప్రాంతంలో పేద ప్రజలు ఈ ప్రాంతంలో వున్న ఫ్యాక్టరీ,పొలాల్లో పనులు చేసుకొని పొట్టనింపుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయవద్దని చెప్పడం లేదు ఎంపి,ఎమ్మెల్యే లు కలెక్టర్ తో మాట్లాడి వారికి వసతి గృహాలు ఏర్పాటుచేసుకోవడనికి సహాయం చేయండి.కుందూ ఒడ్డున ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తే అక్కడికి ఎందుకుపోరు అని ప్రశ్నించారు.పేదవారి నోటి కాడి అన్నం కొడితే ఎవరూ బాగుపడిన దాఖలాలు లేవన్నారు.కుందూ నది ఒడ్డున ఎంపి,ఎమ్మెల్యే లు దోమతెర కట్టుకొని ఒక్కరోజు పడుకుంటే లక్ష రూపాయలు ఇస్తాను అని ఛాలెంజ్ చేశారు.కనీస సౌకర్యాలు అయిన



విద్యుత్,రోడ్లు,మంచినీళ్ళు లేకుండా ఎవరైనా ఇల్లు కట్టుకొని సంసారాలు చేస్తారా మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అన్నారు.నేతలకు వున్న స్థలాల ధరలు పెంచుకోవడానికి పేద ప్రజలను ఖాళీ చేయమనడం దారుణం అన్నారు.జిసిబి లతో ఇల్లు పడగొడతామని చెప్పడం భావ్యం కాదన్నారు.

కాంట్రాక్టర్ మండ్ల గురప్ప మాట్లాడుతూ 50 ఏళ్లుగా ఇక్కడ జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఎలాంటి సౌకర్యం కల్పించకుండా ఖాళీ చేయాలని దౌర్జన్యం చేయడం మంచి పద్ధతి కాదన్నారు.రోడ్డు ప్రమాదాలలో ఇక్కడ నివసిస్తున్న ఎందరో ప్రాణాలు కోల్పోయినా నాయకులు ఆదుకున్న దాఖలాలు లేవని భాదితులు చెప్పడం బాధాకరం అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయండి.


**-అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి డోన్ సెప్టెంబర్ 16:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 19 వ తేదీ డోన్ పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చెప్పిన అప్పగించిన పనులను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం డోన్ పట్టణంలోని వెంకట నాయుని పల్లి రోడ్డు సమీపంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రదేశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.



ఈ సందర్భంగా డోన్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ సీఎం బహిరంగ సభకు భారీ జనం హాజరవుతున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను చేపట్టాలని అధికారులను సూచించారు. తెలిపాడు బహిరంగ సభ ప్రాంగణాలలో రోడ్డు చదువును, దుమ్ము ధూళి లేకుండా లేకుండా చూడటంతోపాటు పారిశుధ్య చర్యలను ముమ్మరం చేసి పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సభా ప్రాంగణంలోని అన్ని కంపార్ట్మెంట్లో సంబంధిత అధికారులను కేటాయించి విధులను అప్పగించాలన్నారు. హెలిప్యాడ్ వలయం చుట్టూ ఐరన్ బాడికేడింగు తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డిని ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి బహిరంగ సభ వరకు రోడ్డు కిరివైపులా బారికేడింగు ఏర్పాటు చేయాలన్నారు. బహిరంగ సభ ప్రాంతంలో మొబైల్ టాయిలెట్ లను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్య పనులు ముమ్మరం చేసి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. సీఎం పర్యటనను సాఫీగా విజయవంతమ చేసేందుకు అప్పగించే పనులు ఆదివారం సాయంత్రం లోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. డోన్ ఆర్డిఓ వెంకటరెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిపిఓ మంజుల వాణి ఆర్టీవో శివారెడ్డి, మండల తాసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రారంభం అయినా మరో

# "శిల్పా ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్".

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:

శనివారం నాడు నంద్యాలలో 34వ ఉచిత శిల్పా మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన... ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా.

నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సరస్వతి నగర్ లో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సొంత నిధులతో ఉచిత శిల్పా మినరల్ వాటర్ ప్లాంట్ ను నేడు ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిస కౌన్సిలర్ విమలమ్మ వార్డు ఇంచార్జ్ సోమశేఖర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.

# పర్యావరణాన్ని కాపాడుతూ పచ్చదనాన్ని

# పెంపొందించుకుంటూ పండుగ చేద్దాం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16:

నంద్యాల పట్టణం నడిగడ్డలోని మాస్టర్ పబ్లిక్ స్కూల్ ఆవరణంలో వినాయక చవితి పండుగ సందర్భంగా విద్యార్థులతో మట్టి వినాయకులను తయారుచేసి ఉపాధ్యాయులకు స్థానికులకు పంపిణీ చేయడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ హలీమా తెలిపారు. ఈ సందర్భంగా హలిమ మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ వారి సూచన మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి గణపతిని ఎలా తయారు చేయాలి అనే విధానాన్ని విద్యార్థులకు నేర్పడంతోపాటుగా పచ్చదనాన్ని పెంపొందించే దిశగా మట్టి వినాయకుని ప్రతిమలో కూరగాయల విత్తనాలు పూల విత్తనాలు ఉంచడం జరిగిందని మన ఇంటి ఆవరణలోని కుండీలలో లేదా ఆవరణంలో నిమజ్జనం చేయడం ద్వారా మొక్కల రూపంలో భగవంతుడిని ప్రతిరోజు దర్శించుకునే అవకాశం ఉంటుందని తద్వారా పర్యావరణం కాపాడడంతో పాటుగా పచ్చదనాన్ని పెంపొందించడం చాలా అవసరమైన విషయమని అంతే కాకుండా కుల మతాలకు అతీతంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

**-జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 16:

వైయస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా 5573 అర్హత గల కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల నిరుపేద అక్క చెల్లెమ్మలకు మెరుగైన ఆర్థిక పరిస్థితి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మూడవ విడత ఆర్థిక సహాయం కింద 8.36 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేసారని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వైయస్సార్ కాపు నేస్తం పథకం ద్వారా వరుసగా నాలుగో ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన 3,57,844 మందికి రూ.536.77 కోట్ల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నుండి బటన్ నొక్కి నేరుగా జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని లైవ్ ద్వారా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హబీబుల్లా తదితరులు వీక్షించే కార్యక్రమంలో పాల్గొన్నారు.



అనంతరం జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో నాల్గవ విడత వైయస్సార్ కాపు నేస్తం పథకం క్రింద 5573 అర్హత గల మహిళలకు 8.36 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఆళ్లగడ్డలో 1327 మంది లబ్ధిదారులకు 1.99 కోట్లు, బనగానపల్లిలో 955 మందికి 1.43 కోట్లు, డోన్ లో 1075 మందికి 1.61 కోట్లు, నందికొట్కూర్ లో 295 మందికి 0.44 కోట్లు, నంద్యాలలో 960 మందికి 1.44 కోట్లు, పాణ్యంలో 287 మందికి 0.43 కోట్లు, శ్రీశైలంలో 674 మందికి 1.01 కోట్ల రూపాయలు సంబంధిత లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రధాన లక్ష్యంతో మహిళలు స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, బీసీ సంక్షేమ అధికారి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# పనులు పూర్తవకుండానే ఎలా ప్రారంభిస్తారు?

## -సీఎం జగన్ కు ప్రచార ఆర్భాటం తప్పా అభివృద్ధి పట్టదు.

## -డోన్ లో జగన్ పర్యటనను అడ్డుకుంటాం.--భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16: నీళ్లు నింపకముందే చెరువులను ఎలా ప్రారంభిస్తారని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, మండల కార్యదర్శి భార్గవ్ లు ప్రభుత్వాన్ని నిలదీశారు. బేతంచర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సహాయ కార్యదర్శి తిరుమలేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్, పత్తి కొండ నియోజకవర్గాల్లోని 68 చెరువులకు హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా నీరు నింపి రైతుల కష్టాలు తీరుస్తామని వైసిపి ప్రభుత్వం హామీ ఇచ్చింద న్నారు. ఇందుకోసం రూ.220 కోట్లు నిధులు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటిం చిదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర ఏళ్లు పూర్తయిన కూడా నీరు నింపిన పాపాన పోలేదన్నారు. నియోజకవర్గంలోని చెరువులను తూతూ మంత్రంగా పనులు చేశారన్నారు. చెరువుల అభివృద్ధి పనులను పూర్తిస్థాయిలో చేయకుండానే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నియోజకవర్గంలో చెరువుల ప్రారంభోత్సవానికి వస్తుండడం విచారకరమన్నారు. చెరువులకు నీరు నింపకుండానే ఎలా ప్రారంభోత్సవాలు చేస్తారని సీపీఐ నాయకులు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రచార ఆర్భాటాల కోసమే ప్రభుత్వం ప్రారంభోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దని వారు విమర్శించారు. 68 చెరువులకు నీరు నింపిన తర్వాతే ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో వర్షా భావం పరిస్థితులతో రైతులకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని తక్షణమే ప్రభుత్వం నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు దెబ్బతినడంతో రైతుల బతుకులు దుర్భరంగా మారాయని, బతుకు జీవుడా అంటూ పొట్టచేత పట్టుకొని రైతులు, రైతుకూలీలు వలసబాట పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి చెరువులకు నీళ్లు నింపే ఆందోళనలో సీపీఐతో కలసి పాల్గొన్నారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలోని చెరువులకు నీరు నింపి తాగు, సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే హామీ ప్రకారం ఆ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిప్పటికీ చెరువులకు నీళ్లు నింపలేదని వారు విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం చెరువులకు నీళ్లు నింపి రైతులను ఆదుకోవాలని, లేని పక్షంలో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి డోన్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్ సిపిఐ మండల సహాయ కార్యదర్శి దస్తగిరి నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల అకాడమీ పాఠశాల ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి గుడిలో మట్టి వినాయకుల పంపిణి కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 16: నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండ్ నందలి లక్ష్మి గణపతి గుడి అవరానములో రవీంద్ర విద్యా సంస్థలు, బాల అకాడమీ పార్కు రోడ్డు సమీపంలో గల బాలాకాడమీ పాఠశాలలో శనివారము బాల అకాడమీ పాఠశాల కరెస్పాండెంట్ నంద్యాల జిల్లా శ్రీ గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి సెక్రటరీ వీంద్రనాథ్, మాధవిలత దంపతుల సహకారముతో గత 17 సంవత్సరాలుగా శాస్త్రయుక్తంగా పూజ గావించిన స్వచ్ఛమైన చెరువు మట్టితో తయారు చేయబడిన సుమారు ఆరు వేల మట్టి గణనాథులను ఉచితముగా పుర ప్రజలకు వితరణ చేయడము జరిగినది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నంద్యాల పట్టణ డి ఏస్ పి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అందరు మట్టి వినాయకులనే పూజించాలని ప్రజలలో పూర్తి స్థాయిలో అవగాహన తీసుకురావాలని తెలియచేసారు. అలాగే నంద్యాల పట్టణ మునిసిపల్ కమీషనర్ రవి చంద్రా రెడ్డి మాట్లాడుతూ చెరువు నీరు కలుషితము కాకుండా సురక్షితమైన మంచి నీరు మనకు ఉండాలని అందుకు మట్టి వినాయకులే అందరు పుజించేల ప్రోత్సహించాలని తెలియజేసారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీఈ ఈ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని మనము రక్షించుకోవాలన్న మట్టి వినాయకుల విగ్రహాలను పూజించి మన ఆరోగ్యము కాపాడుకోగలమని తెలయజేసారు. అలాగే విద్యుత్ శాఖ ఈఈ రమణా రెడ్డి మాట్లాడుతూ ఈ వినాయక పండుగ సందర్భములో శుభ్రతను అందరూ పాటించాలనీ, లైటింగ్, డెకరేషన్ లలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. ఎలక్ట్రికల్ సబ్ డివిజన్ డి1 ఏ ఈ నాగరాజు నంద్యాల జిల్లా మహోత్సవ కేంద్ర ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ చిలుకూరి శ్రీనివాసులు, నంద్యాల జిల్లా గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి కార్య అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , నంద్యాల పట్టణ మహోత్సవ సమితి ఉపాధ్యాక్షుడు చలం బాబు మరియు కోఆర్డినేటర్ శ్రీ చంద్రశేఖర్ రెడ్డి గారు మరియు బాపూజీ నాయుడు మరియు నంద్యాల జిల్లా శ్రీ గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి సెక్రటరీ రవీంద్రనాథ్ ,రవీంద్ర విద్యా సంస్థల ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీ లత మాట్లాడుతూ పర్యావరణమును



కాపాడుకోవడానికి మనము అందరము మట్టి వినాయకులే పూజించాలి మట్టి వినాయకుని వలన కలుగు అనేక ప్రయోజనాలను మరియు ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను వాడటము వలన వచ్చే నష్టాలను మరియు మట్టి వినాయకుల విశిష్టతను అందరికి అర్థమయ్యే విధముగా తెలియజేసారు ఈ విదముగా రేపు టెక్కె లోని మెయిన్ రోడ్ లో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయములో ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశ పార్టీ రాష్ట్ర సెక్రటరీ అయిన శ్రీ వెదుర్లు రామచంద్ర రావు గారి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గం%శ్రీశ్రీ%లకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేయడము జరుగును.

## మూడవ రోజు కొనసాగుతున్న వర్గీకరణ రిలే నిరాహారదీక్ష

జహీరాబాద్)
కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని ఎమ్మార్పియస్ సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి చిరంజీవి మాదిగ డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న వర్గీకరణ రిలే నిరాహారదీక్ష"ల్లో భాగంగా ప్రస్తుతం జహీరాబాద్ లో మూడవరోజు కొనసాగుతుంది. ఇట్టి దీక్షా శిభిరానికి ముఖ్య అథిదిగా విచ్చేసిన మాతంగి చిరంజీవి మాదిగ మాట్లాడుతూ, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా గత 29సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చెయ్యడంలో అందరూ ఒక్క తల్లి పిల్లలే అనీ వ్యాఖ్యానించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. అలాగే ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వానికి వర్గీకరణకు అనుకూలంగా లేఖ రాయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని వెంటనే ఢిల్లీకి తీసుకుని వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు. ఎం.ఎస్.పి సంగారెడ్డి జిల్లా కన్వీనర్ అబ్రహాం మాదిగ ఆధ్వర్యంలో జరిగిన మూడవరోజు కార్యక్రమానికి విచ్చేసి, దీక్ష శిభిరాన్ని సందర్శించిన రంజోల్ నర్సిములు, డిగ్గి రాములు, ఇ.సంపత్ కుమార్ తదితరులు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. దీక్ష శిభిరంలో సంగారెడ్డి జిల్లా కార్యదర్శులు ఉల్లాస్ మాదిగ, అలిగె రాజు మాదిగ, జహీరాబాద్ ఎం.ఎస్.పి. నియోజకవర్గ కన్వీనర్ డి.జయరాజ్ మాదిగ, ఎమ్మార్పియస్ నాయకులు పి.సుకుమార్, ఎస్. సురేష్, అగస్టీన్, ఎ.రాజు, బి.మాణిక్, రాంపూర్ ప్రకాశ్, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.





## అక్టోబర్ 24 నుండి 1 వ తరగతి నుండి 10 వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారంఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాము

### -ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘు.

సంగారెడ్డి)
తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అక్టోబర్ 24 దసరా నుండి రాష్ట్రములో 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉదయం ఆల్పాహారం ఇవ్వడం పట్ల ఎస్సి ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు చవాన్ సుభాన్ సింగ్ ముఖ్యమంత్రి కి కృత్షతలు తెలిపారు...ప్రభుత్వపాఠశాలలో పేద పిల్లలే చదవడం వళ్ళ వారికీ చాలా మేలు కలుగుతుందన్నారు. చాలా మంది పేద విద్యార్థులలో రక్తహీనత,, బలహీనత ఉందని అన్నారు..,, తల్లి తండ్రులు కూలి, వ్యవసాయ పనుల వల్ల ఉదయం పిల్లలు తినకుండా బడికి వస్తారు కాబట్టి ఈ పథకం విద్యార్థులకు చాలా ఉపయోగంగా ఉంటుందని ప్రధాన కార్యదర్శి పెద్దాపురం దుర్గయ్య అన్నారు బహుశా, దేశంలోనే 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు అల్పాహారం పెట్టె రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ప్రశ%శీ%సి%శీ%చారు..

## రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్న మొగుడం పల్లి సర్పంచ్


Swachh Survekshan Grameen Awards – 2023

In recognition of the outstanding works under Swachh Bharat Mission (Grameen) for Implementation of ODF Sustainability measures and ODF plus components in Mogudampally Gram Panchayat of Mogudampally Mandal of Sangareddy District of Telangana State during 2022-23 year is awarded as BEST GRAM PANCHAYAT at District level based on SWACHH SURVEKSHAN GRAMEEN – 2023 in the above 5000 Population category.

District Rural Development Officer DSBM(G) – Sangareddy District

Additional Collector (LB) Sangareddy District

District Collector & Chairman DSBM(G) Sangareddy District



జహీరాబాద్ ) ఉత్తమ గ్రామపంచాయతీలలో మొగుడం పల్లి మండలం గ్రామ పంచాయతీ మొగుడం పల్లి ఉత్తమ గ్రామపంచాయతీగా ఎన్నిక కావడం జరిగింది. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు హరీష్ రావు చేతుల మీదుగా మొగుడం పల్లి ఉత్తమ గ్రామ పంచాయతీగా సర్పంచ్ పట్లోళ్ల సుగుణమ్మ మరియు గ్రామ కార్యదర్శి లకు అందజేయడం జరిగింది. సర్పంచ్ సుగుణమ్మ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు రావడం చాలా సంతోషకరమని తెలిపారు. ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రావడానికి గ్రామ పంచాయతీ పాలక వర్గం సహకారంతో మా గ్రామ ప్రజల సహకారంతో అధికారుల కృషితో మొగుడం పల్లి గ్రామపంచాయతీ ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో మా గ్రామ పంచాయతీ మొగుడం పల్లి మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో మొగుడంపల్లి సర్పంచ్ పట్లోళ్ల సుగుణమ్మ మొగుడంపల్లి జెడ్పిటిసి అరుణ విజయమోహన్ రెడ్డి మన్నాపూర్ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఈ నెల 18 న ప్రమాణస్వీకారం

### ఛైర్మన్ గా ఏర్పుల నరోత్తం

జహీరాబాద్) రాష్ట్ర ఎస్సి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఏర్పుల నరోత్తం ప్రమాణస్వీకారం కార్యక్రమం ఈ నెల 18 న హైదరాబాద్ లోని కార్యాలయంలో ఉంటుందని ఎస్సి దేవలంప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టనున్న నరోత్తం తెలిపారు.శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ . ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు మండల ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవేలి కృష్ణ షికారి గోపాల్, శ్రీకాంత్ ఎల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ మొరంగిపల్లి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహమే

సంగారెడ్డి)
సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహమే అని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎం,సురేష్ అన్నారు.శనివారం రోజున స్థానిక జిల్లా కార్యాలయంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్ యు డివిజన్ కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షులు సందీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది అనంతరం పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహమే దినంగా నేటి తెలంగాణ ప్రజలు చూడాలని అన్నారు అంతేకాకుండా క్రూర నిజాం రాజ్యంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు మృగ్యమై వెట్టి చాకిరీ అమలైనప్పుడు,దాన్ని తుద ముట్టించడానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం 1948 జూలై 4 న దొడ్డి కొమురయ్య హత్య తో ప్రారంభమయింది.అన్నారు.
రాష్ట్రంలో టి.ఆర్.ఎస్– కేసిఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై రోజు రోజు కూ ప్రజా వ్యతిరేకత బాగా పెరుగుతుంది. ఈ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను సంఘటితం కాకుండా, పోరాడకుండా ఉండడానికి సెప్టెంబరు 17ను కేసిఆర్ రాజకీయ ఎత్తుగడగా వాడు కోవడం కోసమే హడావుడిగా జాతీయతా సమైక్యతా దినంగా సెప్టెంబర్17 న పాటించాలని పిలుపునిచ్చాడు అన్నారు.. చరిత్రను సరిగ్గా పరిశీలించకుండానే చాలా కాలం కిందట నిజాం సెప్టెంబర్ 17 విమోచనం ఎంత మాత్రం కాదనీ, అది ముమ్మాటికీ తెలంగాణకు విద్రోహమేనని మా పార్టీ దృఢంగా భావిస్తున్నది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలనూ పట్టించుకోకుండా,ప్రజల దృష్టిని మళ్లించటానికి పాలక వర్గ పార్టీలు ప్రధానంగా బీజేపీ సాగిస్తున్న చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను గట్టిగా ఎదుర్కోవాలి.వారి హిందూత్వ ప్రచారాలకు మోసపోకుండా సెప్టెంబరు 17ని విద్రోహ దినంగానే జరపాలని జరపాలని అన్నారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు అర్చన
పి డి ఎస్ యు డివిజన్ నాయకులు.శ్రీనిధి, పార్క్ ,వీరేష్ సమీ ,సిద్దేశ్వర్, అర్జున్. శ్రీకాంత తదితరులు పాల్గొన్నారు